ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
శనివారం | 01 నవంబరు , 2025 | పేజీలు : 06

## విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి



ప్రజాపక్షం/మోటకొండూరు : ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి చెందిన సంఘటన మోటకొండూరు మండలంలోని నాంచారిపేటలో జరిగింది. గ్రామస్తులు, పోలీసుల కథనం ప్రకారం వివరాలలోకి వెలితే మోటకొండూర్ మండలంలోని నాంచారిపేటలో మహమ్మద్ కరీం అనే వ్యక్తి తన ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో భాగంగా విద్యుత్ వైర్లు సరిచేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి చావుబ్రతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్న సందర్భంలో అంబులెన్స్‌లో భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించిగా మృతి చెందినట్లు తెలిపారు. మృతునికి ఒక భార్య, పాప, బాబు ఉన్నారని చాలా పేదరికంలో ఉన్న మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు తెలిపారు.

## త్వరితగతిన ఇందిరమ్మ ఇండ్లను పూర్తి చేయాలి

ప్రజాపక్షం/ రామన్నపేట: ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని ఎంపీడీవో రాములు అన్నారు. శుక్రవారం ఆయన మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి మాట్లాడారు. లబ్ధిదారులు తమ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేసుకోని బిల్లులు పొందాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సైదిరెడ్డి, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# పెండింగ్ దరఖాస్తులకు త్వరగా పరిష్కారం

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి రెవిన్యూ అధికారులను ఆదేశం




ప్రజాపక్షం/నల్లగొండ టౌన్: పెండింగ్‌లో ఉన్న వివిధ దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి రెవిన్యూ అధికారులను ఆదేశించారు.శుక్రవారం ఆమె కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో రెవిన్యూ అధికారులతో రెవెన్యూ అంశాల పై సమీక్షించారు. పెండింగ్‌లో ఉన్న భూ రికార్డులు, భూ భారతి, భూ వివాదల దరఖాస్తుల పరిష్కారానికి సంబంధించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతిమండలంలో పెండింగ్ ఫిర్యాదులను వారానికి ఒకసారి సమీక్షించాలని ,భూ సంబంధ వ్యవహారాల లో పారదర్శకతకు ప్రాధ్యనత ఇవ్వాలని,ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని చెప్పారు.సాదా బై నామల పై వచ్చిన ఫిర్యాదులను సైతం జాప్యం లేకుండా పరిష్కరించాలని చెప్పారు.అస్సైన్డ్ భూముల విషయంలో పెండింగ్ సమస్యలు త్వరగా పరిష్కరించాలని,రెవిన్యూ అధికారు లందరూ అంకితభావంతో, చిత్త శుద్ధితో పెండింగ్ పనులను పూర్తి చేయాలని కోరారు.మొంథా తుఫాను సందర్భంగా భారీ వర్షాలతో చుట్టూ వరద నీరు చేరిన దేవరకొండ మండలం,కొమ్మేపల్లి ఎస్ టి గురుకుల పాఠశాల విద్యార్థులను సురక్షిత ప్రాంతానికి తరలించిన మండల ,డివిజన్ రెవెన్యూ అధికారులను ఆమె అభినందించారు.అదనపు కలెక్టర్. జె శ్రీనివాస్, స్థానిక సంస్థలు ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, ఆర్‌డిఓలు వై.అశోక్ రెడ్డి,రమణా రెడ్డి,శ్రీదేవి తహశీల్దార్లు ఉన్నారు.

# రైతాంగాన్ని ఆదుకోవాలి

### తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ



ప్రజాపక్షం/హుజూర్‌నగర్ : మొంథా తుఫాన్‌కి నష్టపోయిన రైతాంగాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ డిమాండ్ చేశారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో హుజూర్‌నగర్ పట్టణంలో తుఫాన్‌కి నేలకు పడ్డ వరి పంటను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నష్టపోయిన రైతాంగానికి మన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ఎకరాకు రూ.10వేలు ఇస్తామని చెప్పడం మంచిదే కానీ, పెట్టుబడులు ఎక్కువ కావడంతో అవి సరిపోవన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.20వేలు, కేంద్ర ప్రభుత్వం రూ.20వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తక్షణమే వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి ప్రభుత్వానికి తెలియజేయాలని కోరారు. స్థానిక వ్యవసాయ అధికారులు ఈ ప్రాంతంలో కేవలం 2 శాతం మాత్రమే నష్టం జరిగిందని తెలుపుతున్నారని ఇది సరికాదన్నారు. ఇలా ప్రకటిస్తే నష్టపరిహారం రాదని రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. పంట పొలాలను పరిశీలించిన అనంతరం స్థానిక ఆర్‌డీఓకు వివిధ డిమాండ్లతో కూడిన మెమోరాండాన్ని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంబాల శ్రీనివాస్, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి దేవరం మల్లేశ్వరి, సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, రైతు సంఘం పట్టణ అధ్యక్షులు జక్కుల రమేష్, మండల అధ్యక్షులు పొనుగుబాటి వాసుదేవరావు, సోమగాని కృష్ణ పాల్గొన్నారు.

# ఐక్యత కోసం కృషి చేసిన గొప్ప దేశ భక్తుడు పటేల్

### ఘనంగా జాతీయ సమైక్యత దినోత్సవం



ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ : ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి పురస్కరించుకొని జాతీయ ఐక్యత దినోత్సవం, పోలీస్ అమరవీరుల వారోత్సవాలు ముగింపు సందర్భంగా జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఎస్‌వి ఇంజనీరింగ్ కాలేజ్ చౌరస్తా నుండి మినీ ట్యాంక్‌బండ్ వరకు సుమారు వెయ్యి మందికి పైగా పౌరులు, యువత, విద్యార్థులతో కలిసి ఘనంగా రన్‌ఫర్ యూనిటి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారతదేశ ఉక్కు మనిషిగా ప్రసిద్ధి చెందిన సర్దార్ వల్లభాయ్ పటేల్ భారతదేశ స్వాతంత్ర అనంతరం భారతదేశమంతా ఏకీకృతంగా ఉండాలని దేశంలో ఉన్న సుమారు 560కి పైగా సంస్థానాలను ఏకీకృతం చేసి భారతదేశ ఐక్యమత్యాన్ని చాటారన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్‌బి డిఎస్‌పి రవి, ఆర్‌టిఏ అధికారి జయప్రకాష్ రెడ్డి, జిల్లా ఫైర్ అధికారి కృష్ణారెడ్డి, తహశీల్దార్ కృష్ణ, సూర్యాపేట పట్టణ ఇన్‌స్పెక్టర్ వెంకటయ్య, జైల్ సూపరింటెండెంట్ సుధాకర్, ఎక్సైజ్ సర్కిల్ అధికారి మల్లయ్య, ఫైర్ స్టేషన్ ఎస్ఐ జానయ్య, పట్టణ ఎస్ఐలు సాయిరాం, మహేందర్‌నాథ్, శివ తేజ, ఆర్‌ఎస్ఐలు, సిబ్బంది, యువత, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్: దేశ సమగ్రత,ఐక్యత కోసం కృషి చేసిన గొప్ప దేశ భక్తుడు ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయి పటేల్ అని జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవార్ అన్నారు. జాతీయ ఐక్యత దినోత్సవం,సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిటీ ప్రోగ్రాంలో భాగంగా 2కె రన్ ప్రారంభం పటేల్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్‌పి రమేష్,నల్లగొండ డిఎస్‌పి శివరాంరెడ్డి, ఏఆర్ డిఎస్‌పి శ్రీనివాసులు, సిఐలు రాజశేఖర్ రెడ్డి,మహా లక్ష్మయ్య, జితేందర్ రెడ్డి, శ్రీను నాయక్,రఘువీర్ రెడ్డి ఆర్ ఐ లు సంతోష్, శ్రీను,సూరప్ప నాయుడు, హరిబాబు ఎస్ఐలు సైదులు, గోపాల్ రావు,మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### దేవరకొండ పోలీస్ ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిటి







ప్రజాపక్షం/దేవరకొండ; దేవరకొండ పోలీస్ ఆధ్వర్యంలో శుక్రవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా పట్టణంలోని బాలుర కళాశాల నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా దేవరకొండ అడిషనల్ ఎస్పీ మౌనిక మాట్లాడుతూ దేశాన్ని యూనిటిగా ఉంచడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ ఎంతో కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ వెంకట్ రెడ్డి, ఎస్ఐలు నారాయణరెడ్డి, రాజు, వివిధ పాఠశాలల విద్యార్థులు, యువకులు, ప్రజలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## పరిశోధనపై ఆసక్తిని పెంపొందిస్తాయి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు ఇవ్వడం ద్వారా వారికి పరిశోధన పట్ల ఆసక్తిని కలిగించి వారు నూతన ఆవిష్కరణలు చేయడానికి దోహదపడుతుందని, వారిలో ఆత్మ విశ్వాసానిన పెంపొందిస్తుందని కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు మలిగిరెడ్డి భీమార్జనరెడ్డి అన్నారు. కమీషనరేట్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ ప్రతి సంవత్సరం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే రాష్ట్రస్థాయి జిజ్ఞాస స్టూడెంట్ స్టడీ ప్రాజెక్టు పోటీల్లో కళాశాలకు గణిత శాస్త్ర విభాగంలో పురస్కారం లభించిందని ఆయన అన్నారు. రాష్ట్రంలో 150 కళాశాలలు అన్ని విభాగాల్లో ఈ పోటీల్లో పాల్గొంటాయని అన్నారు. గణిత శాస్త్ర విభాగంలో రాష్ట్ర స్థాయి పురస్కారం లభించిందన్నారు. బహుమతి పొందిన విద్యార్థులను, వారికి మార్గనిర్దేశం చేసిన అధ్యాపకురాలు నాగరేఖారాణిని, అధ్యాపకులను ఆయన అభినందించారు.

## తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి



**ప్రజాపక్షం/చిట్యాలః** మొంథా తుఫాను కారణంగా కొనుగోలు కేంద్రాలలో తడిసిన వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని బిజెపి రాష్ట్ర శాఖ అధ్యక్షులు నారపరాజు రాంచందర్‌రావు డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లా చిట్యాల మండల కేంద్రంలోని ఐకెపి సెంటర్‌లోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం సందర్శించి ధాన్యం రాశులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కిసాన్ మోర్చా జాతీయ నాయకులు గోలి మధుసూదన్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు గొంగిడి మనోహర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్‌రెడ్డి, నాయకులు మొగులయ్య, ఎం నర్సింహ్మా, మాస శ్రీనివాస్, అశోక్ పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా కాంగ్రెస్ జెండా

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఆపదలో ఉన్న కాంగ్రెస్ కార్యకర్తల కుటుంబాలకు పార్టీ జెండా అండగా ఉంటుందని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గాయం ఉపేందర్‌రెడ్డి అన్నారు. మిర్యాలగూడ మండలం యాద్గార్‌పల్లి గ్రామానికి చెందిన పార్టీ కార్యకర్త వడ్డెబోయిన వెంకటయ్య అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. మృతుని కుటుంబసభ్యులను శుక్రవారం పరామర్శించి అనంతరం మాట్లాడారు. వెంకటయ్య కుటుంబానికి పార్టీ అన్ని విధాలులుగా అండగా ఉంటుందని అన్నారు. ఆయన వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తలకొప్పుల సైదులు, మాజీ సర్పంచ్ జొన్నలగడ్డ శ్రీనివాస్‌రెడ్డి, వెంకన్న, పురుషోత్తం, దుండిగల వెంకటయ్య, రాములు, బలరాం, సురేష్, నగేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# రైతులను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలి



**ప్రజాపక్షం/గరిడేపల్లి :** ఇటీవల వచ్చిన మొంథా తుఫాన్ వలన అకాల వర్షాలుపడి రైతుల చేతికి వచ్చిన పంటలు మొత్తం కిందపడి, నీట మునిగి, రైతులు ఆర్థికంగా నష్టపోయిన వారిని ప్రభుత్వం ఎకరాకు రూ.50వేల నష్టపరిహారం చెల్లించి ఆర్థికంగా ఆదుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ అధికారి కార్యాలయం ముందు సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో ధర్నా చేసి అనంతరం మండల వ్యవసాయ అధికారి ప్రియతమ్ కుమార్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో పాలక పార్టీలు ఓట్ల కోసం, రైతు లేనిదే రాజ్యం లేదని రైతే దేశానికి వెన్నుముక్క అని ఉపన్యాసాలు ఇచ్చి, రైతులను మభ్యపెట్టి ఓట్లు వేయించుకొని, గద్దెనెక్కిన తర్వాత మర్చిపోవడం పరిపాటిగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కడియాల అప్పయ్య, మండల కార్యవర్గ సభ్యులు యడ్ల అంజిరెడ్డి, కట్టా నర్సింహారావు, పోకల ఆంజనేయులు, ప్రతాని సైదులు, అంబటి వెంకటరెడ్డి, పంగ గోవింద్, షేక్ నబి సాహెబ్, చిల్లా వీరయ్య, అంబటి గోవిందరెడ్డి పాల్గొన్నారు.

# రైతలకు నష్ట పరిహారం అందించాలని ధర్నా




**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పరిహారం అందించి ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట రైతులతో కలిసి ధర్నా చేపట్టగా ఆయన మాట్లాడారు. తుఫాన్ కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా లక్షల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లగా నల్లగొండ జిల్లాలో సుమారు లక్ష ఎకరాల్లో పంట నీటిపాలైందని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు రైతులకు అండగా నిలవాల్సిందిపోయిన జూబ్లిహిల్స్ ఎన్నిక ప్రచారంలో పాల్గొంటున్నారని ఆరోపించారు. వెంటనే పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.30వేలు అందించాలని, కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే మద్దతు ధరకు కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం పంటల బీమా పథకాన్ని అమలు చేసి రైతులను ఆదుకోవాలన్నారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందచేశారు. కార్యక్రమంలో వీరేపల్లి వెంకటేశ్వర్లు, రాగిరెడ్డి మంగారెడ్డి, చౌగాని సీతారాములు, మల్లు గౌతంరెడ్డి, పాండు, వినోద్‌నాయక్, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల ఆధ్వర్యంలో ఏక్‌తా రన్



**ప్రజాపక్షం/చిట్యాలః** నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటి కేంద్రంలో సర్ధార్ వల్లబాయి పటేల్ జయంతిని పురస్కరించుకుని జరుపుకునే ఏక్‌తా దివస్ రోజున స్థానిక పోలీసులు రన్ ఫర్ యూత్ కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపం నుండి వనిపాకల రోడ్డులో సుమారు 2 కిలో మీటర్ల వరకు యువకులు, విద్యార్థులు, పుర ప్రముఖులతో కలిసి ఎస్ఐ రవికుమార్ పరుగు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ స్వతంత్ర్య సమరయోధులు, దేశ మాజీ హోంశాఖా మాత్యులు సర్ధార్ వల్లభాయ్ పటేల్ యువతకు ఆదర్శమని, ఆయన అడుగు జాడల్లో మనందరం కలిసి నడవాలని సూచించారు

పట్టణ బిజెపి శాఖ ఆధ్వర్యంలో పటేల్ జయంతి కార్యక్రమం జరిగింది. నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో నాయకులు గుండాల నరేష్‌గౌడ్, సుంచు శ్రీను, యానాల శంకర్‌రెడ్డి, మాస శ్రీనివాస్, చికిలంమెట్ల అశోక్, కన్నెబోయిన మహాలింగం పాల్గొన్నారు.

# ఆహారం కోసం పాము ఆరాటం

### ప్రాణం కోసం తొండ పోరాటం

**ప్రజాపక్షం/చిట్యాలః** తనకు చిక్కిన తొండను ఎలాగైనా ఆహారంగా పొందాలని నానా తంటాలు పడింది ఓక పాము. నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటి కేంద్రంలోని ఒక పాఠశాల ఆవరణలో గల చెట్టు కొమ్మపై శుక్రవారం రోజున తెలంగాణ ప్రాంతంలో వాడుక భాషలో ఉండే ఆవుల మాస(ఆకు పచ్చ రంగులో ఉండే విష రహిత పాము) తన సమీపంలోకి వచ్చిన తొండను తన నోట కరుచుకుంది. ఇంతలో తొండ తప్పించుకునే ప్రయత్నం చేసింది. వెంటనే సదరు పాము అప్రమత్తమై దానిని మరింత పకడ్బందీగా నోట కరుచుకుంది. కాని తొండ పాము నుండి విదులించుకుని కొమ్మపై నుండి పడిపోబోయింది. అంతలోనే పాము తన తోకను చెట్టుకు ఆసరా చేసి తొండ కింద పడిపోకుండా నోటితో అందిపుచ్చుకుని ఇలా వేలాడింది. తొండను ఆహారంగా మలుచుకోవాలని పాము, దాని నుండి తప్పించుకోవాలని తొండ చాలా సేపు పోరాటం చేశాయి. ఇది గమనించిన పాఠశాల ఉపాధ్యాయుడు కర్రతో అలికిడి చేయగా పాము నుండి తొండను విడిచిపెట్టింది. వెంటనే బతుకు జీవుడా అంటూ తొండ మరో చెట్టుపైకి పరుగెత్తింది. దీనిని ప్రత్యక్షంగా తిలకించిన 'ప్రజాపక్షం' విలేకరి తన సెల్ ఫోన్‌లో చిత్రీకరించడం జరిగింది. 'పాముది ఆహార పోరాటమైతే, తొండది బతుకు పోరాటం' ఈ సంఘటనను పాఠశాల సిబ్బంది ఆసక్తిగా గమనించారు.






## ప్రజల్లో ఐక్యతాకు ఏక్తా దివాస్

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ప్రజల్లో ఐక్యత చాటేందుకు ఏక్తా దివాస్ చేపట్టామని డీఎస్పీ రాజశేఖర్‌రాజు అన్నారు. సర్ధార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకోని గురువారం పోలీసుశాఖ ఆధ్వర్యంలో 500 మంది విద్యార్థులచే పట్టణంలో ఏక్తా ర్యాలి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ దేశ స్వాతంత్ర్యంలో ఉక్కు మనిషి సర్ధార్ వల్లభాయ్‌పటేల్ పాత్ర కీలకమన్నారు. దేశ సమైక్యతను ప్రతిబింబించేలా ఉత్సవంగా ర్యాలి నిర్వహించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో సీఐలు, ఎస్ఐలు, కేఎల్ఎన్ కళాశాల డైరెక్టర్ బి.కిరణ్‌కుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## శిశు విక్రయాలను వ్యతిరేకిద్దాం



**ప్రజాపక్షం/చిట్యాలః** రాష్ట్రంలో శిశు విక్రయాలు జరగడం దురదృష్టకరమని, వాటిని వ్యతిరేకించాలని ఐసిడిఎస్ సిడిపిఓ లావణ్య కుమారి అన్నారు. నల్లగొండ జిల్లా చిట్యాల మండలం వెల్మినేడు సెక్టార్ సమావేశం గుండ్రాంపల్లి గ్రామంలో శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ శిశు విక్రయాలు చట్ట రిత్యా నేరమని, శిశు విక్రయాలకు ఎవరూ పాల్పడవద్దని, ప్రోత్సహించకూడదని సూచించారు. ఈ సందర్భంగా ఆమె పిల్లలను దత్తత తీసుకునే విధానం గురించి తెలియజేశారు. బాల్య వివాహాలను జరుపకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ అధికారులు వెంకటమ్మ, నాగమణి, అంగన్ వాడీ టీచర్లు పైళ్ళ పద్మ, పి రేణుక, ఎం అండాలు, వి సునిత, యు ధనలక్ష్మి, పి లక్ష్మమ్మ, వి శమంత, వి ఇందిర, బి కళమ్మ, గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లల తల్లులు పాల్గొన్నారు.

## వందశాతం ఫలితాలపై శ్రద్ధ



**ప్రజాపక్షం/చిట్యాలః** పదవ తరగతి విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు శ్రద్ధ వహించాలని నల్లగొండ జిల్లా చిట్యాల మండల ప్రత్యేక అధికారి శ్రవణ్‌కుమార్ సూచించారు. మండలంలోని పెద్ద కాపర్తిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను ఆయన శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. విద్యార్థుల విద్యాభివృద్ధిలో వారంతా భాగస్వాములు కావాలన్నారు. ఉపాధ్యాయుల హాజర రిజిష్టర్‌లు, మధ్యాహ్న భోజన రిజిష్టర్‌లను పరిశీలించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి వంట కార్మికులతో మాట్లాడారు. ఎంపిడివోతో ఫోన్‌లో మాట్లాడి పాఠశాలలో రెండు ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మండల విద్యాశాఖాధికారి సైదానాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ తదితరులున్నారు.

## ప్రభుత్వం ఆదుకోవాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మొంథా తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకో వాలని టీడీపీ నాయకుడు పోగుల సైదులుగౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ తుఫాన్ ప్రభావంతో వీచిన గాలి వల్ల పంట నేలకు ఒరిగి గింజ రాలిపోయి తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. వర్షపు నీటి వల్ల చేతికొచ్చిన పంట నీళ్ల పాలైందన్నారు. పొలాల్లో ఐకేపీ కేంద్రాల్లో ఉన్న ధాన్యం తడిసి మొలకెత్తిందన్నారు. వ్యవసాయాధికా రులు తక్షణమే క్షేత్రస్థాయి లో పర్యటించి జరిగిన నష్టాన్ని అంచనా వేసి త్వరగా నష్ట పరిహారం కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోని రైతులను ఆదుకోవాలన్నారు.

## ఉప ముఖ్యమంత్రికి ధన్యవాదాలు

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** 2022 నుండి పెండింగులో ఉన్న అంబేద్కర్ ఓవర్సీస్ కు రూ.303 కోట్లు రిలీజ్ చేసినందుకు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు రాష్ట్ర మాలమహానాడు రాష్ట్ర ప్రధానకార్యదర్శి చేపూరి అనిల్ ధన్యవాదాలు తెలియజేశారు. శుక్రవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నిధులు విడుదల కావటం వలన విదేశీ విద్యకై పొరుగు దేశాలకు వెళ్లిన బడుగు బలహీన వర్గాల పిల్లలకు ఎంతో ఊరట కలిగించిందని హర్షం వ్యక్తం చేశారు. 2024 లో వెళ్లిన పిల్లలకు సగం ఫీజ్ మాత్రమే చెల్లించడం జరిగిందని వెంటనే మొత్తం ఫీజ్ చెల్లించి బడుగు బలహీన పిల్లలకు పూర్తిగా న్యాయం చేయాలని కోరారు.

## ఆర్థిక సాయం అందజేత



**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల ప్రజాపక్షం దినపత్రిక విలేఖరి మారోజు మల్లయ్య చారి తల్లి మారోజు వెంకటమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో శుక్రవారం ప్రజాపక్షం జిల్లా స్టాఫర్ దుడుక రామకృష్ణ, ప్రజాపక్షం విలేకరులు మల్లయ్య చారి ఇంటికి వెళ్ళి వారి తల్లి వెంకటమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, రూ. 10వేలు ఆర్థిక సాయంగా అందజేశారు. ఈకార్యక్రమంలో ప్రజాపక్షం గుండాల రిపోర్టర్ పులి నర్సయ్య, మోటకొండూరు రిపోర్టర్ షేక్ ఉస్మాన్, ఆత్మకూరు రిపోర్టర్ లోడి భాస్కర్, కొండల్ పాల్గొన్నారు.

## ఎబివిపి భిక్షాటన



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** మండల కేంద్రంలో శుక్రవారం ఎబివిపి నల్గొండ విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ యలమల గోపిచంద్ ఆధ్వర్యంలో ఏబివిపి నాయకులు భిక్షాటన నిర్వహించారు. ఈసందర్భంగా గోపిచంద్ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న రూ. 8500కోట్ల స్కాలర్ షిప్‌లు, ఫీజు రియంబర్స్‌మెంట్‌లను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత ప్రభుత్వం విద్యా రంగాన్ని నిర్వీర్యం చేస్తుందని ఆరోపించారు. బకాయిలను విడుదల చేయక పోతే ఏబివిపి ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏబివిపి నగర కార్యదర్శి చేపూరి కార్తీక్, దినేష్, విక్రమ్, చందు, వంశీ, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఈకెవైసి తప్పనిసరి

**ప్రజాపక్షం/గరిడేపల్లి :** గ్యాస్ వినియోగదారులకు ఈకేవైసి తప్పనిసరని ప్రతి సంవత్సరం చేయించుకోవాలని భారత గ్యాస్ మేనేజర్ బండా పుల్లారెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్యాస్ వినియోగదారులు తమ కంపెనీకి సంబంధించిన గ్యాస్ సెంటర్లకు వెళ్ళి ఈకేవైసి చేయించుకోవాలని లేనిపక్షంలో గ్యాస్ సరఫరా చేసే డెలవరి బాయ్ దగ్గర ఉండే యాప్ ద్వారా ఈ సేవలు ఉచితంగా పొందవచ్చని చెప్పారు. ఈకేవైసి చేయించుకోని వారికి 8వ, 9వ సిలిండర్‌కు సబ్సిడీ వర్తించదని తెలిపారు. మార్చి 31వ తేదీలోపు ఈకేవైసి చేయించుకోవాలని కోరారు.

# హరిత విప్లవం ఘనత ఇందిరాగాంధీదే



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** భారతదేశానికి హరిత విప్లవాన్ని తెచ్చిన ఘనత స్వర్గీయ ఇందిరాగాంధీకే దక్కుతుందని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి అన్నారు.శుక్రవారం నల్లగొండ పట్టణంలోని మంత్రి కోమటిరెడ్డి క్యాంపు కార్యాలయంలో భారత మాజీ ప్రధాని, స్వర్గీయ ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గుమ్ముల మాట్లాడుతూ బ్యాంకుల జాతీయం, 20 సూత్రాల పథకం తదితర అనేక సంక్షేమ పథకాలతో పేదల జీవితాలలో వెలుగులు నింపిందన్నారు. ఇందిరాగాంధీ ఆశయాల సాధన కోసం కాంగ్రెస్ పార్టీ శ్రేణులంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, మాజీ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, మాజీ కౌన్సిలర్లు, యువజన కాంగ్రెస్ నాయకులు మందడి శ్రీనివాస్ రెడ్డి, జూలకంటి శ్రీనివాస్,బొజ్జ శంకర్, కత్తుల కోటి, రమేష్ యాదవ్ పాల్గొన్నారు.

# పిల్లల దత్తత చట్టబద్ధంగా ఉండాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పిల్లల దత్తత చట్టబద్ధంగా ఉండాలని సిడీపీవో రేఖల మమత అన్నారు. శుక్రవారం నందిపహాడ్ అంగన్‌వాడి కేంద్రంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. పిల్లల దత్తత చాలా సులభమని ప్రభుత్వమే చట్టబద్ధంగా దత్తత ఇస్తుందన్నారు. అంగన్వాడి టీచర్లు లబ్ధిదారుల గృహాలను సందర్శించి మొదటి, రెండవ, మూడవ గర్భిణీలుగా ఉన్న వారి పిల్లలను నిరంతరం పర్యవేక్షించాలన్నారు. ప్రస్తుత అంగన్‌వాడి కేంద్రం నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లే గర్భిణీల వివరాలను తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ అయ్యే విధంగా చూడాలన్నారు. అక్రమ దత్తత, లింగ నిర్ధారణ పరీక్షలు చట్టవిరుద్ధమని, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆడపిల్లలకు అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్నాయని అన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ పద్మ, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ సభ్యురాలు వి.రమణి, బ్లాక్ కోఆర్డినేటర్ సెక్టార్ కవిత, టీచర్లు పాల్గొన్నారు.

# అవినీతిని అరికడితేనే అభివృద్ధి సాధ్యం



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** అవినీతిని అరికడితేనే అభివృద్ధి సాధ్యం అవుతుందని దాని కోసం ప్రతి ఒక్కరు పూర్తి స్థాయిలో కృషి చేయాలని తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ మేనేజర్ చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం స్థానిక శ్రీక్రాంతి జూనియర్, డిగ్రీ కళాశాలలో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలలో భాగంగా విద్యార్థులకు అవినీతి నిర్మూలనపై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. దేశ భవిష్యత్తు యువత పైన ఆధార పడి ఉందని మేనేజర్ చంద్రశేఖర్ అన్నారు. బ్యాంకులు అందిస్తున్న వివిధ రకాల సేవల గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం వ్యాస రచన పోటీల విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో శ్రీక్రాంతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గుంటోజు ఆంజనేయులు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ దుండిగళ్ళ అశోక్, బ్యాంక్ సిబ్బంది సతీష్, కళాశాలలో ఏవో ఎర్రమాద గోవర్ధన్ రెడ్డి, అధ్యాపకులు నరేంద్రచారి, చిన్నానాయక్, శేఖర్, కృష్ణ, బుచ్చయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆక్రమణలపై ఫిర్యాదు

**ప్రజాపక్షం/చివ్వెంల :** మండల కేంద్రంలోని ప్రభుత్వ భూములు, వాగులు, నాలాలు ఆక్రమణకు గురవుతున్నాయని వాటిని పరిరక్షించాలని కోరుతూ చివ్వెంల గ్రామ ప్రజలు మండల తహశీల్దార్ జి చంద్రశేఖర్‌కు, ఎంపిడిఓకు శుక్రవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాలతో గ్రామంలో పరిస్థితి దారుణంగా మారిందని చెప్పారు. ఇండ్లలోకి నీరు చేరి తాము ఇబ్బందులకు గురవుతున్నామన్నారు. దీనికి ప్రధాన కారణం ఆక్రమణలేనని చెప్పారు. గ్రామ నక్షా ఆధారంగా భూములను గుర్తించి ఖబ్జాకు గురైన వాటిని పరిరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు బచ్చలకూరి జ్యోతిబాబు, విజయకుమార్, శిగ పిచ్చయ్య, మోర కోటేశ్వర్‌రావు, వెంకట్‌రెడ్డి, అన్నమయ్య, నవీన్, నగేష్ పాల్గొన్నారు.



## వీధిలైట్లు అందజేత

**ప్రజాపక్షం/కోదాడ రూరల్ :** మండలంలోని చిమిర్యాల గ్రామంలో రావుల రంగయ్య 4వ వర్ధంతి సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు 150 ఎల్ఈడి లైట్లు గ్రామ పంచాయితీ కార్యదర్శికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు మాట్లాడుతూ రంగయ్య జ్ఞాపకార్థం ముందుముందు వివిధ సేవా కార్యక్రమాలు చేపడుతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో రావుల లక్ష్మి , రాజేందర్, కొత్త గురువయ్య, అప్పారావు, వీరప్రసాద్, వీరబాబు పాల్గొన్నారు.





## రైతులకు ఇబ్బందులు రావద్దు

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** ఎన్నో కష్టాలకు ఓర్చుకుని వాతావరణ పరిస్థితులకు తట్టుకొని రైతులు పండించిన పంట ధాన్యం సేకరణ త్వరగా పూర్తి చేయాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు రావద్దని జిల్లా ప్రజా పరిషత్తు ముఖ్య కార్యనిర్వహణ అధికారి శోభారాణి కోరారు. శుక్రవారం ఆమె భూదాన్ పోచంపల్లి మండల ప్రజా పరిషత్తు కార్యాలయమును ఆకస్మికంగా తనిఖీ చేశారు. జలాల్ పూర్ గ్రామ పంచాయతీ పరిధిలో గల ప్రాథమిక పాఠశాల, పల్లె దవాఖాన, వడ్ల సేకరణ కేంద్రాలను తనిఖీ చేశారు. తేమశాతం తక్కువగా వచ్చిన ధాన్యాన్ని వెంటనే తూకం వేసి మిల్లులకు తరలించాలని కోరారు. అకాల వర్షాలతో రైతులు కూడా బాధ్యతగా ధాన్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఆమె వెంట ఏఈ ఏఈఓ ట్యాబ్ ఎంట్రీ ఆపరేటర్, జిల్లా పరిషత్ సీనియర్ అసిస్టెంట్ అపర్ణ, రైతులు తదితరులు ఉన్నారు.

## రైతులకు పరిహారం చెల్లించాలి

**ప్రజాపక్షం/యాదాద్రి:** తుఫాను కారణంగా పంట నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలి బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి అన్నారు. ఆరుగాలం కష్టం చేసి పంట చేతికి వచ్చే సమయంలోనే తుఫాను రైతులను నిండా ముంచిందన్నారు. వరి పొలాలు నీటి మునిగిపోగా కల్లాల్లో ఉన్న ధాన్యం తడిసి పోవడమే కాకుండా మార్కెట్లో పోసిన ధాన్యం చాలా చోట్ల వరదలు కొట్టుకుపోయిందని చెప్పారు. రైతులకు ఎకరానికి రూపాయలు 25 వేల చొప్పున నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని కోరారు. అదేవిధంగా జిల్లాలో చాలా చోట్ల రోడ్లు తెగిపోయి కల్వర్టులు కొట్టుకుపోయి చాలా గ్రామాల్లో రాకపోకలు నిలిచిపోయాన్నారు. తడిసిన,రంగు మారిన ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేయాలని కోరారు. కరెంటు స్తంభాలు కూలిపోయి సరఫరా నిలిచిపోయిన లైన్లను వెంటనే పునరుద్ధించాలని తెలిపారు.

## ఉక్కు మహిళ ఇందిరాగాంధీ



**ప్రజాపక్షం/తుర్కపల్లి :** భారతదేశ తొలి మహిళా ప్రధాన మంత్రి ఉక్కు మహిళా స్వర్గీయ ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా వారి త్యాగాలను స్మరించుకుంటు తుర్కపల్లి లో ఆమె చిత్రపటానికి ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ శ్రీమతి ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం స్థానిక హాస్పిటల్స్ లో పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు మమత, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జీవిలికపల్లి శ్రీనివాస్, బీసీ సెల్ జిల్లా కోర్డినేటర్ దేవరుప్పల ఐలయ్య పాల్గొన్నారు.

### ఇందిరాగాంధీ సేవలు చిరస్మరణీయం

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** దేశ అభివృద్ధికి ఇందిరాగాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గాయం ఉపేందర్‌రెడ్డి, సీనియర్ నాయకులు చిరుమర్రి కృష్ణయ్య, జిల్లా స్టార్ క్యాంపెయినర్ పోలగాని వెంకటేష్‌గౌడ్, మండల నాయకులు గుండు నరేందర్‌గౌడ్‌లు అన్నారు. శుక్రవారం ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి వారు నివాళులర్పించి మాట్లాడారు. ఈకార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తలకొప్పుల సైదులు, పొదిల శ్రీనివాస్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, మాజీ కౌన్సిలర్ దేశిడి శేఖర్‌రెడ్డి, గోదాల జానకిరాంరెడ్డి, మాజీ సర్పంచ్ చల్లా అంజిరెడ్డి తదితరులు ఉన్నారు.





## ప్రతీ ధాన్యం గింజ కొంటాం

**ప్రజాపక్షం/అర్వపల్లి :** రైతు పండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని జిల్లా అదనపు కలెక్టర్ కె సీతారామారావు అన్నారు. శుక్రవారం మండలంలోని తిమ్మాపురం, అడివెంల, రామన్నగూడెం గ్రామాలలో ధాన్యపు కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆరబెట్టిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకవచ్చి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలు పొందాలన్నారు. దళారులకు ధాన్యాన్ని అమ్మి నష్టపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీకాంత్, సివిల్ సప్లై ఆర్ఐ శ్రీకాంత్ రెడ్డి, ఏఇఓ నేరేళ్ళ సత్యం, ఆర్ఐ పాటి వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

## చెక్‌ముకి సైన్స్ సంబరాలు విజయవంతం చేయాలి




**ప్రజాపక్షం/హుజూర్‌నగర్ :** చెక్‌ముకి సైన్స్ సంబారలను విజయవంతం చేయాలని ఆర్‌డిఓ శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం ఆర్‌డిఓ శ్రీనివాసులు, మండల విద్యాధికారి భూక్యా సైదా నాయక్‌ల ఆధ్వర్యంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో కలిసి చెక్‌ముకి సైన్స్ సంబరాల గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో విద్యార్థులకు సైన్స్‌పట్ల మేళవితం చేయడానికి ఇలాంటివి దోహదపడుతాయన్నారు. పాఠశాల స్థాయిలో 7వ తేదీన, మండల స్థాయిలో 21వ తేదీన, జిల్లా స్థాయిలో 24వ తేదీన, రాష్ట్రస్థాయిలో డిసెంబర్ 12 నుండి 14 వరకు చెక్‌ముకి సైన్స్ సంబరాలు జరుగుతాయని తెలిపారు. ఈ సంబరాలలో విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి కలకుంట్ల సైదులు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విత్తనాలతోనే అధిక దిగుబడి

**ప్రజాపక్షం/అర్వపల్లి :** నాణ్యమైన విత్తనాల ఎంపికతో పంట సాగు చేస్తే అధిక దిగుబడులు వస్తాయని కంపా సాగర్ పాలిటెక్నిక్ కళాశాల వ్యవసాయ శాస్త్రవేత్త స్వాతి అన్నారు. నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం అనే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని రామన్నగూడెంలో ఉచితంగా పంపిణీ చేసిన కెఎన్ఎం 1638 విత్తనాల పంట సాగును ఆమె స్థానిక వ్యవసాయాధికారులతో కలిసి పరిశీలించారు. రైతులకు తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. మండల వ్యవసాయ అధికారి పెద్దోట గణేష్, ఏఇఓలు నేరేళ్ళ సత్యం, శోభారాణి, రైతులు పాల్గొన్నారు.



# పంటల నష్టపరిహారం చెల్లించాలి

**ప్రజాపక్షం/మోతె :** రైతులు పండించిన పంటకు నష్టపరిహారం చెల్లించాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మామిళ్ళగూడెం గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నేలమట్టమైన పంట పొలాలను రైతులతో పరిశీలన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వర్షాల కారణంగా పంటలు నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరానికి రూ.30వేల నష్టపరిహారం చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఐకెపి కేంద్రాలలో తడిచిన ధాన్యం రైతులు నష్టపోకుండా తేమ శాతం చూడకుండా కొనుగోలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా బిజెపి అధ్యక్షులు చల్లా శ్రీలత రెడ్డి, కోదాడ నియోజక వర్గ ఇంచార్జి నూనె సులోచన, నాయకులు కృష్ణయ్య, భూక్య శంకర్ నాయక్, శ్రీనివాస్, సత్యనారాయణ, గట్టిగుప్పుల వీరారెడ్డి, గోపాల్‌రెడ్డి, నీలా శ్రీకాంత్, సైదా నాయక్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

**చివ్వెంలలో...** అనంతరం చివ్వెంలలోని పలు



గ్రామాలలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు పంట పొలాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి అధ్యక్షులు చల్లా శ్రీలత రెడ్డి, మండల అధ్యక్షులు మాధవరపు అనిల్, ధరావత్ శ్రీనివాస్ నాయక్, జంపాల వెంకటేశ్వర్లు, మంగ్త నాయక్, బిట్టు నాగరాజు, బాలు నాయక్, రామకృష్ణ, అంజయ్య, రాజశేఖర్ పాల్గొన్నారు.

# పిల్లల దత్తతపై అవగాహన కల్పించాలి



**ప్రజాపక్షం/నార్కట్ పల్లి:** నార్కట్ పల్లి సెక్టార్ సమావేశం ను చౌటవారి అంగన్వాడి సెంటర్ లో నిర్వహించారు. శుక్రవారం నిర్వహించిన ఈ సెక్టార్ సమావేశం లో తరచుగా పత్రికల్లో పునరావృతం అవుతున్న సంఘటనైనటువంటి శిశు విక్రయాలు, అత్యాచారాలు, బృణ హత్యలు, శిశు విక్రయలు చట్ట వేరుద్దమైన చర్యలు ఎట్టి పరిస్థితుల్లో శిశువులను విక్రయించకూడదని, కారా నిబంధన ల ప్రకారమే పిల్లలను దత్తత తీసుకోవాలని, కారా వెబ్సైట్లో రిజిస్ట్రేషన్ చేసుకొని దత్తత కావాలనుకున్న పేరెంట్స్ ఆ రిజిస్ట్రేషన్ వెబ్సైట్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకొని తీసుకోవాల్సి ఉంటుందనే అంశం పై వివరణ ఇచ్చారు. అదే విధంగా బాల్యవివాహాలు జరగకుండా చూసుకోవాలని, 18 సంవత్సరాల లోపు కిశోర బాలికలకు అదే విధంగా వారి తల్లిదండ్రులకుబాలిక యొక్క ప్రాధాన్యత గురించి వారికి ఉన్నటువంటి అవకాశాల, ఒక వేళ బాల్య వివాహం జరుగుతున్నట్టుగా సమాచారం అందిన వెంటనే 1098కి సమాచారం అందించాలని తెలిపారు. ఈ సమావేశం లో సూపర్వైజర్ సరిత, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# టెక్నాలజీని అందిపుచ్చుకోవాలి

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** పట్టణంలో నల్లగొండలో సొసైటీ ఆఫ్ డిజిటల్ ఎంటర్ప్రెనర్ వారి సహకారంతో నూతనంగా ఏర్పాటు చేసిన డిజిటల్ లైబ్రరీ,కంప్యూటర్స్ ను శుక్రవారం రాజాకిషోర్ ప్రారంభించి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.విద్యార్థులు నేటి ఆధునిక పోటీ ప్రపంచంలో నేర్చుకోవడంతోపాటు టెక్నాలజీని అందిపుచ్చుకొని ఉద్యోగ ఉద్యోగ అవకాశాలను స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా బలోపేతం కావాలని, ఏ కోర్సులు చదువుతే భవిష్యత్తు బాగుంటుందో తెలియజేస్తూ జీవితంలో విజయం సాధించిన కొందరి గురించి విద్యార్థులకి చెప్పారు ఏఐపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. నిర్వాహకురాలు ఏర్పుల జ్యోతి మాట్లాడుతూ డిజిటల్ లైబ్రరీ కాన్సెప్ట్ ఇంతవరకు ఎక్కడా లేదని మొదటగా నల్లగొండలో సొసైటీ ఆఫ్ డిజిటల్ ఎంటర్ప్రెనర్ వారి సహకారంతో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీనిలో ముఖ్యంగా కలెక్షన్ ఆఫ్ డిజిటల్ ఎడ్యుకేషన్ రిసోర్సెస్ ఈ బుక్స్ స్టడీ మెటీరియల్ వీడియోస్ రూపకంగా పైవన్నీ జస్ట్ వన్ క్లిక్ ద్వారా ఒకే దగ్గర లైబ్రరీలో అందుబాటులో ఉండుటకు ఈ యొక్క సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అనంతరం సొసైటీ ఆఫ్ డిజిటల్ ఎంటర్ప్రెనర్ దినేష్ త్యాగి తో విద్యార్థులకి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ప్రేరణ ఇప్పించారు. జ్యోతి పద్మ,అనిత రెడ్డి,రాణి,విద్యార్థులు పాల్గొన్నారు.



## ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి

**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్ :** విద్యార్థులకు రావలసి న ఫీజు రియంబర్మెంట్స్, బకాయిలు వెంటనే విడుదల చేయాలని బిఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు కట్టా శ్రీనివాస్, బొమ్మరబోయిన నాగార్జునలు డిమాండ్ చేశారు.ఫీజు రియంబర్మెంట్స్ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్వీ అధ్వర్యంలో శుక్రవారం నల్లగొండ జిల్లా కలెక్టరేట్ ఎదుట విద్యార్థులతో కలిసి ధర్నా నిర్వహించి అనంతరం కలెక్టర్కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే బకాయి ఉన్న 8వేల కోట్ల ఫీజు రియంబర్స్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పిల్లి అబినయ్, అంబటి ప్రణీత్,జెట్టి శివ ప్రసాద్,నోముల క్రాంతి,లక్ష్మణ్, బాలాజీ,టోని,భాస్కర్, విద్యార్థులు పాల్గొన్నారు.




## పరిహారం చెల్లించక పోతే ప్రజా ఉద్యమం

**ప్రజాపక్షం/కోదాడ:**మొంథా తుఫాన్ దాటికి నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన ఓ ప్రకటనలో రైతులు వేలాది రుపాయాలు పెట్టుబడి పెట్టి పంట చేతికి వచ్చు సమయంలో నష్టపోయి రైతులు పుట్టేడు దుఖంల ఉన్నారు. జిల్లా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి కనీసం రైతులను పరామర్శించు సమయం లేదని ఏద్దేవా చేశారు. ఇక్కడ రైతులు పంట నష్టంలో ఉంటే అక్కడ ఆయన విలాసవంతంగా గడుపుతున్నారని తీవ్రస్థాయిలో విమర్శించారు. అధికారులు పంట నష్టం వేసి రైతులకు పరిహారం చెల్లించాలని, లేని పక్షంలో రైతులకు న్యాయం జరిగే వరకు ప్రజారైతు ఉధ్యామాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు.

## 3, 4 తేదీల్లో మెడికల్ ఎగ్జిబిషన్

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** సూర్యాపేట మెడికల్ కళాశాలలో ఈనెల 3, 4 తేదీలలో మెడికల్ ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ జయలత తెలిపారు. శుక్రవారం ఆమె ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ ఎగ్జిబిషన్ కార్యక్రమానికి సూర్యాపేటలోని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల విద్యార్థులను ఆహ్వానించినట్లు చెప్పారు. దీనికి ముఖ్య అతిధిగా జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఎస్‌పి కె నరసింహ హాజరవుతున్నట్లు తెలిపారు. ఉదయం 9 నుండి సాయంత్రం 4 గంటల వరకు ఎగ్జిబిషన్ నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఈ ఎగ్జిబిషన్ ద్వారా ప్రాక్టికల్ వర్క్‌షాప్‌లు, ప్రాథమిక చికిత్స, సూచరింగ్, శరీర నిర్మాణాలపై శిక్షణ, క్లినికల్ ప్రదర్శనలు, వివిధ వైద్య విభాగాలైన సర్జరీ, అనాటమీ, పాథాలజీల ద్వారా ప్రదర్శనలు ఉంటాయని వివరించారు. వివిధ రంగాల వైద్య నిపుణులు ఉపన్యాసాలు, సీనియర్ వైద్యులతో ముఖాముఖి నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ప్రదర్శన ద్వారా కెరియర్ గైడ్స్‌పై అవగాహన పెంపొందుతుందన్నారు. దీనిని ప్రతి ఒక్క విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ప్రపంచానికి కమ్యూనిస్టులే మార్గం



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్ :** ప్రపంచానికి కమ్యూనిస్టులే మార్గమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం నిర్వహించిన ఆ పార్టీ పట్టణ కమిటి సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎర్రజెండా రాజ్యంలో ఎటువంటి అసమానతలు ఉండవని, అందరికి విద్య, వైద్య, ఉపాధి సమానత్వం ఉంటుందని, సమసమాజ స్థాపన ఏర్పడుతుందన్నారు. ఇటీవల అనేక దేశాలలో ఎర్రజెండా రాజ్యాలు వస్తున్నాయనడానికి ఇది నిదర్శనమన్నారు. ఆ పార్టీ పట్టణ కార్యదర్శి పల్లె వెంకట్‌రెడ్డి, నాయకులు నాగారాపు పాండు, బ్రహ్మం, మురళీ, వీరయ్య, వీరమల్లు, వెంకటరమణ, శ్రీను, శంబయ్య పాల్గొన్నారు.

## పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం

**ప్రజాపక్షం/చింతలపాలెం :** రైతులు పత్తి పంటను సరిగ్గా అరబెట్టుకొని, తేమ లేకుండా చూసుకోవాలని హుజూర్‌నగర్ మార్కెట్ కమిటి చైర్మన్ రాధిక అరుణ్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని భారతమ్మ కాటన్ మిల్లులో సిసిఐ ద్వారా పత్తి కొనుగోలు కేంద్రంను ప్రారంభించారు. ఈ సందర్భంగా చింతలపాలెం మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత తుఫాన్ వల్ల అనేక మంది రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. నష్టపోయిన పత్తి రైతుల వివరాలను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామన్నారు. రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దని తెలిపారు. రైతులు పత్తి పంటను సరిగా అరబెట్టుకొని, తేమ లేకుండా చూసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ శ్రీనివాసులు, తహశీల్దార్ సురేందర్ రెడ్డి, ఏఓ శశాంక్, సొసైటీ చైర్మన్ రంగాచారి, కాకునూరి రామిరెడ్డి, హనిమిరెడ్డి, జానిమియా, సైదిరెడ్డి, రమేష్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.



# రజాకార్లను తరిమికొట్టిన మహోన్నతుడు పటేల్

**ప్రజాపక్షం/మోటకొండూర్** :జాతీయ సమైక్యతా స్ఫూర్తికీ ప్యతీక సర్ధార్ వల్లభాయ్ పటేల్ అని యాదగిరిగుట్ట సిఐ శంకర్ గౌడ్ అన్నారు.

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్** : కుల, మత, వర్గ, లింగ విభేదాలు లేకుండా ప్రజలందరూ ఐకమత్యంతో మెలుగుతూ జాతీయ సమైక్యతలో భాగస్వామ్యం కావాలని భువనగిరి జోన్ డీసీపీ అక్షాంష్ యాదవ్, అదనపు కలెక్టర్ భాస్కర్ అన్నారు. ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం భువనగిరి జోన్ పోలీసుల ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలో ఘనంగా జాతీయ సమైక్యత దినోత్సవం నిర్వహించారు. ఈ జాతీయ సమైక్యత ఉత్సవంలో ఏఎస్పీ కె. రాహుల్రెడ్డి, అదనపు డీసీపీ లక్ష్మి నారాయణ, భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి, సీఐ రమేష్కుమార్, ఎస్ఐలు, విద్యార్థులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/డిండి;** డిండి పోలీస్ ఆధ్వర్యంలో శుక్రవారం సర్ధార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా డిండి పట్టణంలోని శ్రీశైలంహైదరాబాద్ జాతీయ రహదారిపై రన్ ఫర్ యూనిటి ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో వివిధ పాఠశాలల విద్యార్థులు, స్థానిక యువకులు, పట్టణ ప్రజలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలో శుక్రవారం జాతీయ ఐక్యత దినోత్సవం పురస్కరించుకొని ఉక్కు మనిషి, భారత తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిటి కార్యక్రమాన్ని నిర్వహించారు. .

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** జాతీయ ఐక్యత దినోత్సవను పురస్కరించుకొని శుక్రవారం ఉక్కు మనిషి, భారత తొలి ఉప ప్రధాని, తొలి హోంమంత్రి అయిన సర్ధార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా పోలీసుల ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిటి కార్యక్రమంను నిర్వహించారు. పోలీసు సిబ్బంది వెంకటేష్, భాస్కర్, హేమునాయక్, రాము, వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** పట్టణంలోని నాగార్జున ప్రభుత్వ కళాశాలలో శుక్రవారం ఎన్ఎస్ఎస్ యూనిట్స్ ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా సముద్రాల ఉపేందర్ పటేల్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పరంగి రవి కుమార్,డాక్టర్ ముని స్వామి, ఎన్ఎస్ఎస్ప్రోగ్రాం ఆఫీసర్స్ యన్ కోటయ్య, డాక్టర్ మల్లేశం,డాక్టర్బొజ్జ అనిల్ కుమార్,కంబాలపల్లి శివరాణి,సావిత్రి,ఎన్సిసికేర్ సుధాకర్,ఉపాధ్యాయులు దినేష్,అంకూస్,హస్రత్ బేగం యన్ యస్ యస్ వాలంటీర్స్ ,విద్యార్థులు,పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్** : నిజాం మెడలు వంచి, రజాకార్లను తరిమికొట్టి, స్వతంత్ర భారతదేశంలో తెలంగాణను ఐక్యం చేసిన ధీరోద్ధాత్తుడు భారతదేశ మాజీ ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ అని బిజెపి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి వారి సేవలను కొనియాడారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం పట్టణంలోని బిజెపి కార్యాలయం నుంచి క్లాక్ టవర్ సెంటర్ వరకు రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీరెల్లి చంద్రశేఖర్ , నల్లగొండ పార్లమెంట్ కన్వీనర్ బండారు ప్రసాద్ ,కో కన్వీనర్ పిల్లి రామరాజు ,జిల్లా ప్రధాన కార్యదర్శులు పోతెపాక లింగస్వామి , మండల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/ భూదాన్ పోచంపల్లి:** బీజేపీ పోచంపల్లి టౌన్, రూరల్ శాఖల ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ ఐక్యత దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు మేకల రవీందర్ రెడ్డి, టౌన్ అధ్యక్షులు డబ్బికారి సాయిష్, జిల్లా కౌన్సిల్ మెంబర్ పల్లెకాడి బసవయ్య పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/భువనగిరిరూరల్** : జాతి నిర్మాణానికి బాటలు వేసిన గొప్ప వ్యక్తి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని బిజెపి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బూర నర్సయ్య గౌడ్, భారతీయ జనతా పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్ అన్నారు. ఉక్కుమనిషి భారత రత్న శ్రీ సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ బంధారపు లింగస్వామి అధ్యక్షతన భువనగిరి పట్టణంలో ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ సీనియర్ నాయకులు పోతంశెట్టి రవీందర్, దాసరి మల్లేశం, మాయ దశరథ, గూడూరునరోత్తం రెడ్డి పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/తుర్కపల్లి** : మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన ప్రదాత, భారతీయ తొలి హోంశాఖ మాత్యులు ఉక్కుమనిషి సర్ధార్ వల్లభాయ్ పటేల్ జన్మదినం సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు.

**ప్రజాపక్షం/మోతె** : ప్రజలందరూ ఐక్యతతో ముందుకు సాగాలని ఎస్ఐ అజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఎక్తదివస్లో భాగంగా రన్ ఫర్ ర్యాలీని నిర్వహించారు. సర్ధార్ వల్లబాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా ఈ ర్యాలీ నిర్వహించినట్లు ఆయన తెలిపారు.

**ప్రజాపక్షం/కోదాడ:** కోదాడ పట్టణ తేజ టాలెంట్ స్కూల్ శనివారం డా|| సర్ధార్ వల్లాభాయ్పటేల్ జయంతిని పురస్కరించుకుని విద్యార్థులకు జాతీయ సమైఖ్యతపై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందించారు. ప్రథమ బహుమతి అంజలి, ద్వితియ జి.ప్రవళిక, తృతియ సిహెచ్ వర్షిని సాధించారు. ఈ కార్యక్రమంలో సంతోష్కుమార్, రామూర్తి, రేణుక, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/చివ్వెంల** : జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా మండల పోలీసుల ఆధ్వర్యంలో శుక్రవారం కుడకుడ జిల్లా పరిషత్ పాఠశాల నుండి ఐలాపురం ఫ్లైఓవర్ బ్రిడ్జి వరకు యూనిటి రన్ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు వి మహేశ్వర్, రత్నం, ఏఎస్ఐతోపాటు ఆయా గ్రామాల యువత, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/హుజూర్నగర్** : భారత తొలి ఉప ప్రధాని, హోంశాఖ మంత్రివర్యులు, భారతరత్న డాక్టర్ వల్లబాయ్ పటేల్ 150వ జయంతిని శుక్రవారం బిజెపి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కొండ హరీష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి గుండా గోపి పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/చింతలపాలెం (మేళ్ళచెర్వు)** : సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండల కేంద్రంలో శుక్రవారం నేషనల్ యూనిటి డే (జాతీయ ఐక్యతా దినోత్సవం) సందర్భంగా ర్యాలీని చింతలపాలెం పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎన్ సందీపరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ ర్యాలీలో మండల తహశీల్దార్ సురేందర్ రెడ్డి, ఎంపిడిఓ రామచంద్రరావు, ఎంపిఓ భూపాల్రెడ్డి పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/నందికొండ:**ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం నందికొండ మున్సిపాలిటీలో రాష్ట్రీయ ఏక్తా దివస్ ని స్థానిక సిఐ శ్రీను నాయక్,ఎస్ఐ ముత్తయ్య ఆధ్వర్యంలో స్థానిక మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల విద్యార్థులతో కలిసి ఘనంగా నిర్వహించారు. రన్ ఫర్ యూనిటీ అనే నినాదంతో విద్యార్థులతో కలిసి గురుకుల పాఠశాల నుండి విజయ విహార్ లోపలి వరకు 500 మీటర్ల పరుగు ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మాధవి లత కళాశాల అధ్యాపకులు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/నల్లగొండ(నకిరేకల్):** సర్ధార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా జాతీయ ఏక్తా దివస్ ను నకిరేకల్ మండలం తాటికల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఘనంగా నిర్వహించారు.

**ప్రజాపక్షం/నార్కట్ పల్లి:** రన్ ఫర్ యూనిటీ దేశ ఐక్యతకు ప్రతీక అని నార్కట్ పల్లి ఎస్ ఐ దగ్గుల క్రాంతికుమార్ అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలో ప్రజా ప్రతినిధులు, యువకులు విద్యార్థులు, పోలీస్ సిబ్బందితో కలసి రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జెర్రిపోతుల భరత్, బీజేపీ మండల అధ్యక్షులు మేడబోయిన శ్రీనివాస్,స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/హాలియా:** యువత దేశ ఐక్యతను కాపాడుకునేందుకు ముందుండాలని హాలియా సీఐ దేశ రెడ్డి సతీష్ రెడ్డి, ఎస్ఐ బండి సాయి ప్రశాంత్ లు అన్నారు. శుక్రవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా హాలియా పోలీసుల ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి, ఆయా పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.













































# ఇందిరాగాంధీ సేవలు మరువలేనివి

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** మాజీ దేశ ప్రధాని ఇందిరాగాంధీ సేవలు మరువలేనివని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ప్రజల కోసం ఎన్నో చట్టాలను తెచ్చి వారి అభ్యున్నతికి పాటుపడిందన్నారు. మహిళా శక్తికి మార్గదర్శిగా నిలిచిన మహోన్నత వ్యక్తి ఇందిరాగాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్అలీ, నాయకులు అమరారపు శ్రీనివాస్, బైరు శైలేందర్ గౌడ్, పందిరి మల్లేష్, వెన్న మధుకర్ రెడ్డి, రావుల రాంబాబు, రవి పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/మర్రిగూడ:** ఇందిరాగాంధీ వర్ధంతి పురస్కరించుకొని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దేశ మహిళా శక్తికి ప్రతీక నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపిన భారతదేశ తొలి మహిళా మాజీ ప్రధాన మంత్రి, భారతరత్న ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా మండలం కేంద్రంలో చౌరస్తాలో ఉన్న ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఆ మహనీయురాలికి ఘనంగా నివాళిలు అర్పించారు.ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు మేకల జగన్ మోహన్ రెడ్డి,మాజీ మార్కెట్ చైర్మన్ పాల్వాయి అనిల్ రెడ్డి,సీనియర్ నాయకులు మెండు నర్సింహ రెడ్డి,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొడాల ఆల్వాల్ రెడ్డి,వెంకటంపేట బాలయ్య,నున్సవత్ బిచ్యునాయక్ కొడాలా వెంకటరెడ్డి, ఎలిమినేటి సత్తిరెడ్డి,సిలువేరు యాదయ్య,నక్క తిరుపతయ్య,జిల్లా శంకర్,మాధగోని శ్రీనివాస్,సలోవోజు బిక్షమాచారి పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** భారతదేశ తొలి మహిళా ప్రధాన మంత్రి, ఉక్కు మహిళా స్వర్గీయ ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా భువనగిరిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం స్థానిక హాస్పిటల్స్ లో పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ ఆవేస్ చిస్తీ, మాజీ మున్సిపల్ చైర్మన్ లు పోతంశెట్టి వెంకటేశ్వర్లు, బర్రె జహంగీర్, కాంగ్రెస్ పార్టీ బర్రె నరేష్, నాయకులు వెంకటేష్, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.







## చేయూత కోసం ఎదురుచూపులు



**ప్రజాపక్షం/మర్రిగూడ:** మండల కేంద్రానికి చెందిన మర్రి పూజిత (డెంటల్ రెండొవ సంవత్సరం )నల్లగొండ జిల్లా కామినేని హాస్పిటల్ చదువుతున్నది. మరి పూజిత చిన్న తనంలోని తండ్రి మర్రి వెంకటయ్య అనారోగ్యంతో మృతి చెందారు అయితే పూజిత తండ్రి మరణించినాడు నుండి నానమ్మ తాతయ్య సంరక్షణలోనే ఉంటుంది. రెండు సంవత్సరాల నీట్ పరీక్ష రాసి. ర్యాంక్ సాధించగా కామినేని ఆసుపత్రిలో డెంటల్ సిటు పొందినది. నానమ్మ తాతయ్య సంరక్షణలో ఉన్న ఈ నిరుపేద విద్యార్థినికి చదువు కోవడం కోసం డబ్బులేక కనీసం హాస్టల్ ఫీజు కట్టలేని స్థితిలో ఉన్నది నానమ్మ తాతయ్య కాయ కష్టం చేస్తూ చదివిస్తున్నారు. ఇంతకాలం నెత్తుకొచ్చిన వారు పూజతకు కనీసం చదువుకు. హాస్టల్ ఫీజుకూడా కట్టలేని పరిస్థితి లో ఉన్నందున ఈ విద్యార్థిని చాలా కష్టాలలో ఉన్నది. నిరుపేదైనా పూజిత చదువు ఆగిపోకుండా ఎవరైనా ఆదుకొని చదువుకోవట్టానికి ఆర్థిక సహాయం చేయుటకు చేయూత కోసం ఎదిరి చూస్తుంనది.

## విజేతలకు బహుమతులు అందజేత



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** టీవీఎస్ సంస్థ కస్టమర్లకు మెరుగైన సేవలు అందిస్తోందని, ముఖ్యంగా రోడ్డు భద్రతపై అవగాహన కల్పించడం అభినందనీయమని డిటిఓ లావణ్య అన్నారు.పట్టణంలోని ఆర్వి టీవీఎస్ షోరూంలో దసరాదీపావళి పండుగల సందర్భంగా రెండవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని బంపర్ లక్కీ డ్రా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిటిఓ లావణ్య పాల్గొని లక్కీ డ్రా తీసి విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ లక్కీ డ్రా కార్యక్రమంలో షోరూమ్ యాజమాన్యం, మేనేజ్మెంట్,కీలక సిబ్బంది పాల్గొని విజేతలను అభినందించారు.ఈ కార్యక్రమంలోషోరూమ్ యజమాని: చైతన్య రెడ్డి,సేల్స్ టీమ్ మేనేజర్,రవితేజ,సర్వీస్ టీమ్ మేనేజర్,ఇమ్రాన్,జనరల్ మేనేజర్ మాకమల్ల శివ కుమార్ ,యాదగిరి,వీరితో పాటు సిబ్బందికస్టమర్లు పాల్గొన్నారు.



## రైతు సమస్యల శాశ్వత పరిష్కారానికై కృషి

**ప్రజాపక్షం/నార్కట్ పల్లి:** ఇటీవల కురిసిన ఆకాల వర్షాలకు మండలంలోని ఏపి లింగోటం గ్రామంలోని జాతీయ రహదారి నుండి పోతినేనిపల్లె కి వెళ్ళే దారి త్రీవంగా ధ్వసం కావడంతో, ఈ దారి నుండి నిత్యం రైతులు తమ వ్యవసాయ క్షేత్రం వద్దకు వెళ్ళడానికి రైతులు నానా ఇబ్బందులు పడుతున్న సమస్యను గుర్తించి శుక్రవారం లింగోటం గ్రామానికి చెందిన నాయకులు ఆ ప్రదేశాన్ని పరిశిలించారు. అనంతరం వారు మాట్లాడుతూ అతి త్వరలో శాశ్వత పరిష్కారం కోసం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేస్తామని రైతులకు హామి ఇచ్చారు. ఈ కార్యక్రమం లో కొరివి శివరామ్,బంధారపు శివరాం తదితరులు పాల్గొన్నారు.

## చెర్వుగట్టు దేవస్థాన కార్యనిర్వహణ అధికారిగా మోహనబాబు బాధ్యతలు

**ప్రజాపక్షం/నార్కట్ పల్లి :** మండలంలో ప్రముఖ క్షేత్రమైన చెర్వుగట్టు శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థాన ఆలయ కార్యనిర్వహణ అధికారిగా ఎస్ మోహన్ బాబు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం పనిచేస్తున్న ఈఓ ఎస్ నవీన్ కుమార్ బదిలీ అయ్యారు. బాధ్యతలు స్వీకరించిన ఎస్ మోహన్ బాబు యాదాద్రి జిల్లా వలిగొండ మండలం వేములకొండ శ్రీ మత్స్య గిరి లక్ష్మి నరసింహ స్వామి దేవాలయానికి ఈఓ గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.



## కార్మిక పోరాటాల ఉద్యమాల చరిత్ర ఎఐటియుసిదే







**ప్రజాపక్షం/మునుగోడు:** కార్మికుల హక్కుల కోసం పోరాటాలు ఉద్యమాలు చేసిన చరిత్ర ఏఐటీయూసి అని సిపిఐ మండల కార్యదర్శి చాపల శ్రీను అన్నారు. శుక్రవారం ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో కార్మికుల ఆధ్వర్యంలో ఏఐటియూసి జెండాని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు దుబ్బ వెంకన్న, కార్యదర్శి బెల్లం శివయ్య,భవానిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు పందుల చిన్నా నరసింహ, బజారు హమాలి కార్మిక సంఘం అధ్యక్షులు చిరంజీవి, మార్కెట్ హమాలి నాయకులు బోయపర్తి యాదయ్య,ఆటో యూనియన్ నాయకులు పగిళ్ల యాదయ్య, గోలి హుస్సేను,సైదులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/నల్లగొండ( గుర్రంపోడు):** ఏఐటీయూసీ 106 వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా గుర్రంపోడులో సిపిఐ మండల కార్యదర్శి రెపాక లక్ష్మీపతి ఏఐటియుసి జెండా ఏగురావేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమం లో ఏఐటీయూసీ కీలక పాత్ర పోషించినదని అన్నారు. ఏఐటీయూసీ 1920 అక్టోబర్ 31 న ఏర్పాటు జరిగిన తర్వాత కార్మికులకు అనేక సంక్షేమ చట్టాలు,హక్కులు, సాధించిన ఘనత ఏఐటీయూసీ దే అని అన్నారు. ఈ కార్యక్రమం లో ఏఐటియూసి. మండల అధ్యక్షులు ఎస్ కె.అమీర్. మండల కార్య దర్శి జాల పెద్ద నర్సింహ,సిపిఐ మండల నాయకులు ఎస్కె మదర్,చేపూరి శంకరచారి, లాలయ్య ,నర్సింహ ,శ్రీను,మడ్డి వెంకన్న ఈదయ్య పాల్గొన్నారు.

## రామన్నపేటలో జాతీయ ఐక్యత దినోత్సవ ర్యాలీ

**ప్రజాపక్షం/ రామన్నపేట:** సర్ధార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా జాతీయ ఐక్యత దినోత్సవాన్ని పురస్కరించుకోని పోలీసుల ఆధ్వర్యంలో రామన్నపేటలో శుక్రవారం రన్ ఫర్ యూనిటి కార్యక్రమాన్ని నిర్వహించగా తహసీల్దార్, ఎంపీడీవో, ఎస్ఐలు ప్రారంభించారు. కార్యక్రమంలో తహసీల్దార్ లాల్బహదూర్, ఎంపీడీవో రాములు, పోలీస్ సిబ్బంది రాంబాబు, సీహెచ్.సత్యనారాయణ, స్వామి, ప్రవీణ్కుమార్, సైదులు, కృష్ణమూర్తి, రవి, విద్యార్థులు, నాయకులు పెంటయ్య, అశోక్, వెంకటేష్, అంజ య్య, సోమయ్య, నాగేష్, ఉదయ్ పాల్గొన్నారు.

**ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో ర్యాలీ**

సర్ధార్ వల్లబాయ్ పటేల్ జయంతి సందర్భంగా రామన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ 1,2 ఆధ్వర్యంలో పట్టణంలో జాతీయ ఐక్యత దినోత్సవ ర్యాలి నిర్వహించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఆర్మీ, సినీ నటుడు, నిర్మాత, మోటివేషనల్ స్పీకర్ బెల్లి జనార్ధన్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి వెకన్న లాగా కరగాలి, మరగాలి, మనరూపాన్ని నెయ్యిలా మార్చుకోవాలని అన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ పి.వెంకటేశ్వర్రావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు మిర్యాల అనిత, తాటిశెట్టి శ్రీనివాస్, చిన్న బాబు, తండు కృష్ణ కౌండిన్య, నీలిమా, సునీత, రాచమల్ల శ్రీను, అమర్, ఆంజనేయులు, నరేష్, రాదిక, రవి పాల్గొన్నారు.





## వార్షిక బ్రహ్మోత్సవాలు

**ప్రజాపక్షం/వలిగొండ :**శ్రీ మత్స్యగిరి లక్ష్మి నరసింహస్వామి దేవస్థానంవెంకటాపురం గ్రామం, వలిగొండ మండలం, యాదాద్రిభువనగిరి జిల్లా. శ్రీస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు తేది:31.10.2025 నుండి తేది:05.11.2025 వరకు నిర్వహిస్తున్న సందర్భంగా శుక్రవారం రోజున సా.4.00గం.లకు శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం, భగవదనుజ్ఞ, శ్రీ విష్వక్సేన ఆరాధన, వాసుదేవ పుణ్యాహవాచనం, రక్షాబంధనం, ఋత్విక్ వరణము, మృత్సంగ్రహణము అంకురార్పణ ధ్వజపట అధివాసము నివేదన తీర్థప్రసాద గోష్ఠి నిర్వహించడమైనది. ఇట్టి పూజాకార్యక్రమాలలో దేవస్థానం కమిటీ ఈఓ మోహన్ బాబు అర్చకులు మరియు సిబ్బంది, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరాగాంధీ వర్ధంతి

**ప్రజాపక్షం/ రామన్నపేట:** మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ వర్ధంతిని శుక్రవారం పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బట్టె సంతోష్కుమార్, మొహ్మద్ నాజర్, సాల్వేరు లింగం, కేశవదాసు వెంకటేష్, రాఘవుల అనంతకుమార్, ఆముద లక్ష్మణ్, గొలుసుల ప్రసాద్, లెంకల ప్రవీణ్, సుర్వి సతీష్, నవీన్, నిజాముద్దిన్, సింగరాజు యశ్వంత్పాల్గొన్నారు.